TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# రాజా కృష్ణమూర్తికి డాలస్ ప్రవాసుల అభినందన




అమెరికా కాంగ్రెస్ సభ్యుడిగా ఎన్నికైన భారత సంతతి ప్రవాసుడు రాజ కృష్ణమూర్తికు డాలస్ ప్రవాసులు శనివారం నాడు స్థానికంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. కృష్ణమూర్తి తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన అనంతరం డల్లాస్ ప్రవాసులు పాల్ పాండియన్, డాక్టర్ ప్రసాద్ తోటకూర, ఎంవీల్ ప్రసాద్, సి.సి. థియోఫిన్, శ్రీధర్ తుమ్మలల ఆధ్వర్యంలో నిధుల సేకరణను చేపట్టి ఆయన విజయానికి తమవంతుగా కృషి చేశారు. శనివారం నాడు వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ప్రసాద్ తోటకూర రాజాకృష్ణమూర్తిని సభకు పరిచయం చేస్తూ సామాజిక బాధ్యత, ప్రజా సమస్యల పట్ల ఆశావాహ దృక్పథం కలిగిన నాయకుడని కొనియాడారు. తన ఎన్నికల ప్రచారంలో పేర్కొన్న విధంగా ఉద్యోగాల కల్పన, ఆర్థిక వ్యవస్థ పరిపుష్టీకరణ, మధ్యాదాయ వర్గాలకు అండదండలు, మహిళా సాధికారత, ఒబామాకేర్ సమర్థన, దేశభద్రతపై అవగాహన, యుద్ధసైనికుల జీవన స్థితిగతుల మెరుగు వంటివాటి కోసం ఆయన విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సభ్యుడిగానే గాక రాజా విద్య-ఉద్యోగాలు, ప్రభుత్వ సంస్కరణల కమిటీల్లో సభ్యుడిగా ఉండటం ఆయన ప్రతిభకు కొలమానంగా పేర్కొన్నారు. ట్రంప్ అసంబద్ధ చర్యలపై తన గళన్ని గట్టిగా వినిపించిన వారిలో రాజా అభినందనీయులని ఆయన వెల్లడించారు. రాజా ప్రసంగిస్తూ భారతీయులు తమ హక్కులను కాపాడుకోవడానికి సంఘటితంగా పోరాడాలని లేదంటే అమెరికా చరిత్రలో వెనుకబడిపోతారని సూచించారు. భారతీయులు ఇప్పుడు తాము ఉన్న రంగాల్లోనే గాక రాజకీయాల్లో కూడా ముందుకు రావాలని దీనికి యువతను పోత్సహించవల్సిందిగా కోరారు. తన విజయానికి దోహదపడిన డల్లాస్ ప్రవాసులకు రాజా కృష్ణమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


Dallas Friends
!JAI HO!


Dallas Friends
!JAI HO!


Dallas Friends
!JAI HO!


Dallas Friends
!JAI HO!


Dallas Friends
!JAI HO!


Dallas Friends
!JAI HO!